తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :233 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 06 శుక్రవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

### భారత్, చైనా మధ్య
## దౌత్య చర్చలు
### సరిహద్దులో శాంతిపై ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5తెలుగు వెలుగు:



సరిహద్దులో శాంతియుత పరిస్థితులు కొనసాగేలా చూడడమే ప్రధాన అజెండాగా భారత్, చైనా దౌత్య చర్చలు జరిపాయి. ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు నియంత్రణ చర్యలు కొనసాగించాలని తీర్మానించాయి. గల్వాన్ ఘర్షణల నేపథ్యంలో ఇటీవల కుదిరిన బలగాల ఉపసంహరణ ఒడంబడిక అమలుపై రెండు దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. దిల్లీలో జరిగిన చర్చల అనంతరం భారత విదేశాంగ శాఖ ఈ విషయం వెల్లడించింది. 2020లో జరిగిన ఘర్షణలు, ఆ తర్వాత తలెత్తిన పరిణామాలపై భారత్?, చైనా ప్రతినిధులు చర్చించారు. ప్రస్తుతం రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపై సమీక్షించారు. శాంతియుత వాతావరణం కొనసాగాలే చూడడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తీర్మానించారు. ఈ చర్చలకు కొనసాగింపుగా భారత్?, చైనా ప్రత్యేక ప్రతినిధులు త్వరలోనే భేటీ కావాలని నిర్ణయించినట్లు విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5తెలుగు వెలుగు:



వివరాలు 2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా
# ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

### ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
### డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం





ముంబై, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:

ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం

వివరాలు 2లో

### హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు
# స్క్రాప్ పాలసీ

రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు

- ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం
- రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:

వివరాలు 2లో



## మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్
### హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:



వివరాలు 2లో

### కేసీఆర్ ఫాంహౌస్ నుంచి
## బయటకు వచ్చి మాట్లాడాలి

- ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు
- మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు.

వివరాలు 2లో



### నింగిలోకి దూసుకెళ్లిన
## పీఎస్ఎల్వీ-సీ59
### ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్

శ్రీహరికోట, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు



వివరాలు 2లో

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ
### 11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు

రాంచి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:



జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## కాంగ్రెస్ పదే పదే ఎందుకు విఫలమవుతోంది?

సార్వత్రిక ఎన్నికల్లో వంద స్థానాలు గెలిచి ఉత్తరాధిలో కొద్దిగా పుంజుకున్నట్టు కనిపించిన కాంగ్రెస్ కు మళ్లీ దెబ్బ మీద దెబ్బ. ఎంత బలంగా జనంలోకి వెళ్లినా బీజేపీ ముందు నిలువ లేకపోతోంది. ఆ పార్టీ విజయ పరంపరను అడ్డుకోవటంలో ఘోరంగా విఫలమవుతోంది. గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మళ్లీ మళ్లీ గెలుస్తోంది. పైగా, గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు సాధిస్తోంది? ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు మంచి ఉదాహరణలు. అంతకు ముందు మధ్యప్రదేశ్. కాంగ్రెస్ గెలుస్తుంది అనుకున్న చోటల్లా ఓటమి పాలవుతోంది. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? కాంగ్రెస్ ఎప్పటికైనా అధికారం చేజిక్కించుకోగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాజా సమావేశంలో పాల్గొన్నఅందరిలోనూ ఈ ప్రశ్నలే. వారు సాధారణ నేతలు కాదు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఈ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చను చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి ముగించారు. ఇది చాలా రొటీన్ గా జరిగేదే. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఈ కమిటీల వల్ల ఏమి జరుగుతుందుతో ఎవరికీ తెలియదు. మరోవైపు, బీజేపీ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో ఎన్నికలు సదా సిద్ధంగా ఉంటుంది. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఈ కసి ఏ కోశానా కని పించదు. కనీసం ఒక ఏడాది ముందైనా మనం ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జులన ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోడీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదనే విషయం ఖర్గే మాటల ద్వారా స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ వద్ద ఎప్పుడూ ఒకటికి మించిన వ్యూహాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. వివిద రూపాలలో ఉన్నఆ పార్టీ క్యాడర్ నిరంతరం ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో నిమగ్నమై ఉంటాయి. వీటన్నిటికి తోడు ప్రధాని మోడీ కేంద్రంగా అభివృద్ధి మంత్రాన్ని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయి స్తూనే ఉంటాయి ఆ పార్టీ శ్రేణులు. అన్నిటికి మించి పార్టీకి పుష్కలంగా నిధులున్నాయి. వెరసి, గెలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కిం చుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఇక. కాంగ్రెస్ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆ పార్టీ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హర్యానలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హర్యానా వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడదం లేదు?అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం

లేదు? అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు

తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ పుట్టిందని జనం అనుకుంటారా? బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్దాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్దాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. ఓటమి పాలైనపుడు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సంస్థాగతంగా చేయాల్సిన పెను మార్పులను సూచిం చేందుకు గతంలో ఆంటోనీ, అహ్మద్ పటేల్ లాంటి వారితో కమిటీలు వేసినా వారి సూచనలు అమలు అయిన దాఖలాలు లేవు. ముఠాతత్వం, కుమ్ములాటలు కూడా ఒక కారణమని చెప్పిన ఖర్గే పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారో ఎవరు చెప్పగలరు? కాంగ్రెస్‌లో యథాతథ పరిస్థితిని ఆకాంక్షించేవారే ఎక్కువ ఉండడం, సమూలంగా మార్పులు చేసేందుకు పార్టీ అగ్రనేతలు సాహసించకపోవడం వల్ల ఆ పార్టీ బీజేపీని ఢీకొనే శక్తిగా ఆవిర్భవించ గలదన్న నమ్మకాలు కలగడం లేదు. అందుకు ప్రధాన కారణం వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పార్టీలో తుక్కూ, తుప్పూ బాగా పేరుకుపోయి ఉండడం. అంతే కాదు, ఎన్నికలు లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం చాలా స్తబ్దంగా ఉంటుంది. ఆ సమయాన్ని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నేతలు జనంలో కనపడతారు. ఎన్నికల పక్రియలో అవకతవకలు జరిగాయన్న విషయంలో కాంగ్రెస్ చూపే అధారాలను ప్రజలు విశ్వసించేలా చేయనంతవరకూ ఈవీఎంలపై ఎన్ని ఆరోపణలు చేసినా ఫలితం ఉండదు. పోలింగ్ బూత్ స్థాయి ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి అని ఖర్గే ఆలస్యంగానైనా గ్రహించారు. బీజేపీ సిద్దాంతం మంచిదా కాదా అన్నది వేరే చర్చ. ఆ పార్టీ తన సొంత ఓటు బ్యాంకు నిర్మించుకుంటూ, పెంచుకుంటూ పోతోంది. కాంగ్రెస్ పూర్తిగా బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆధారపడుతోంది. తన ఓటు బ్యాంకును తానే స్వంతంగా నిర్మించుకోనంతవరకూ కాంగ్రెస్ భవిష్యత్తు అగమ్యగోచరమే.

## హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు

# స్క్రాప్ పాలసీ

మొదటి పేజీ తరువాయి

మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %-% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

మొదటి పేజీ తరువాయి

## నిర్లక్ష్యం వల్లే

# రోడ్డు ప్రమాదాలు

మొదటి పేజీ తరువాయి

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## నింగిలోకి దూసుకెళ్లిన

# పీఎస్‌ఎల్వీ-సీ59

మొదటి పేజీ తరువాయి

శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిలైట్లతో ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయి వాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి

చేస్తారనే ప్రశ్నకు బీజేపీ నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

# జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

మొదటి పేజీ తరువాయి

వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి

# బయటకు వచ్చి మాట్లాడాలి

మొదటి పేజీ తరువాయి

కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

# మహిళా సాధికారత, ఆర్థిక స్వలంబన పెంపొందించాలి...

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్05 :-**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లాలో ఇందిరా క్రాంతి, మహిళా శక్తి పథకం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాలద్వారా మహిళా లను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు -2024,ఇందిరా క్రాంతి పథకం , మహిళా శక్తి లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా క్యాంటీన్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిసి ప్రారంభించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ గారి పుట్టినరోజు సందర్భంగా మంత్రికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి పథకం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకూ, సమాజ ఆర్థిక ప్రగతికి ప్రధానమైనదని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా క్రాంతి పథకం, మహిళల ఆర్థిక స్వలాంబనాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే ప్రధాన ఉద్దేశ్యం అని,మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మాత్రమే ఈ క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడిందన్నారు. మహిళలు సాధికారత,ఆర్థిక స్వలంబన పెంపొందించాలని అన్నారు.ఈ క్యాంటీన్ మహిళా సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా ఈ మహిళ క్యాంటీన్లు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలనీ సూచించారు. సమాజంలో మహిళా శక్తిని ప్రోత్సహించే దిశగా ఈ తరహా కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, తద్వారా కుటుంబాల స్థితి మెరుగవుతాయని మంత్రి అన్నారు.ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితినిమెరుగుపరుచుకోగలుగుతారని మంత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కలెక్టరేట్ క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, క్యాంటీన్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఆర్థిక





సహాయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు.వివిధ రంగాల్లో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని మరింత ముందుకు రావాలని కలెక్టర్ అన్నారు.అనంతరం మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మొత్తం రూ. 650 కోట్ల విలువైన బ్యాంకు లింకేజ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి జ్యోతి, సంబంధిత శాఖలఅధికారులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు డిసెంబర్ 5**

ఆదిలాబాద బ్యూరో జైనూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం %జూ%నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్, ఎస్సై సాగర్ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. సైబర్ మోసలకు ఎవరు గురి కావద్దని కోరారు. సైబర్ నేరాలపై విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేస్తే టోల్ ఫ్రీ 1930కు ఫోన్ చేయాలని అన్నారు. సైబర్ నేరాల వల్ల నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యాపకులు వేణు, రాంబాబు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి తండ్రులతో ప్రిన్సిపాల్ అధ్యాపకుల సమావేశం

**(తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 5)**

స్థానిక హుజురాబాద్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు కమీషనర్ ఆదేశానుసారం విద్యార్థిని-విద్యార్థుల తల్లి తండ్రులతో కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజనేయరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యొక్క గొప్పతనం,గత 50 సంవత్సరాల కాలం నుండి ఇప్పటివరకు జరిగిన కళాశాల అభివృద్ధి , ఫలితాల పైన ఒక నివేదికను ప్రిన్సిపాల్ తెలిపారు.ముఖ్యంగా ఈ సమావేశం విద్యార్థుల యొక్క హాజరు శాతం ను పెంచడం, రాబోవు 90 రోజుల ప్రణాళిక ,విద్యార్థుల ఉత్తీర్ణత సాదించడం, డ్రాప్ ఔట్ విద్యార్థులను గుర్తించి వారికి చక్కని మార్గదర్శకాలు ఇచ్చి కళాశాలకు వచ్చేవిధముగా సూచనలు, చరవాణి వాడకం కలిగే దుష్పరిణామాలు,కళాశాలలో చేపట్టే సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు,పాటలు, ఎన్ఎస్ఎస్, స్టడీ అవర్స్,క్రమశిక్షణ ...తదితర అంశాలపై తల్లి తండ్రులతో చర్చించి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.కళాశాల అధ్యాపకులు ప్రసాద్, తులసీ దాసు,రాజశేఖర్,వాసుదేవా రావు, మల్లా రెడ్డి విద్యా పరమైన అంశాల,విద్యార్థులకు సంభందించిన వృత్తి నైపుణ్యాలు,మానసిక ఒత్తిడులు ,క్రమశిక్షణ గురించి తల్లి తండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హుజురాబాద్ ప్రాంత ఎక్సైజ్ శాఖ ఎస్సై,పి.వినోద్ కుమార్,హాజరై విద్యార్థులు ,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి యువత చక్కగా చదువు కోవాలన్నా , దురలవాట్లకు దూరంగా ఉండాలి అన్నా ముఖ్యంగా తల్లి తండ్రుల భాధ్యత అవసరం అని తెలుపుతూ...మత్తు పదార్థాల వాడకం ,ఫలితంగా కలిగే పర్యవసానాలు గురించి ఉదాహరణలతో సహా వివరించారు. వార్డెన్ సుమన్,మాట్లాడుతూ పేద విద్యార్థులకు చక్కని హాస్టల్ అవకాశాలున్నాయి,కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీ పిల్లలను చేర్పించండి,వారిని తగుజాగ్రత్తలతో చూసుకుంటాము అని తెలిపారు.ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు సమావేశాన్ని ఉద్దేచించి తల్లి తండ్రులుగా మీ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించండి, మాతో సహకరిస్తూ కళాశాల అభివృద్ధికి సహకరించాలి అని తెలుపుతూ సమావేశానికి హాజరైన తల్లి తండ్రులు రాజేశ్వరి,పద్మ,శ్రీమతి,వసంత,చంద్రశేఖర్,సయ్యద్ అజీమ్,బుచ్చయ్య,రమేష్,గాయత్రి వార్డెన్ సుమన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.సమావేశంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకై భూమి పూజ కార్యక్రమం

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈ కార్యక్రమంలో పట్టణ వైస్ చైర్మన్ చింతా గోపాల్ గారు భూమి పూజ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది.సదాశివపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ దగ్గర శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి యొక్క విగ్రహ ప్రతిష్టాపన కొరకై ఆమోదించిన భూమి పూజ కొరకు మరియు జాతీయస్థాయిలో డాక్టరేట్ పొందిన శ్రీ దైవాజ్ఞ శ్రీమాన్ శ్రీనివాసమూర్తి స్థానిక జ్యోతిష్యులు గారి సన్మానం ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ చింతా ప్రభాకర్ గారి తనయుడు శ్రీ చింతా సాయినాథ్ గారు వైస్ చైర్మన్ చింత గోపాల్ గారు చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ గారు చిలువరి రవి పద్మశాలి సంఘం పెద్దలు అంబాటి విశ్వనాథం గారు అడ్డగట్ల మనోహర్ గారు కోట రవీందర్ మధునాల నర్సింలు మేకల జనార్ధన్ గోనేశంకర్ కృష్ణ పూల సిద్ధిరాములు గుజ్జరి ఆంజనేయులు రుమాండ్ల రాజు సభ్యులు కొంగరి ప్రభు అయ్యప్ప స్వాములు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



# సంధానకర్తలుగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలి

### - యువజన కాంగ్రెస్ నేతల సన్మాన కార్యక్రమంలో

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలని పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనససభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా అట్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోంద్ర సురేష్ (మానకొండూర్), కర్ర మణికంఠ (తిమ్మాపూర్), రాపోలు నవీన్ (గన్నేరువరం), కర్రావుల సందీప్ (బెజ్జంకి), ఎర్రోజు సంతోష్ (ఇల్లంతకుంట)లు గురువారం మర్యాదపూర్వ కంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసినప్పుడు ఆయన వారిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రజావిజయోత్సవాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలన్నారు.రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేయాలన్నారు. అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన వారిని గెలిపించే బాధ్యత యువజన కాంగ్రెస్ పైననే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు..కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, గోగూరి నర్సింహారెడ్డి,బండారి రమేశ్,పోలు రమేశ్,పోలు రాము, ఇర్ఫాన్, ఆశిష్ పాషా, మాతంగి అనిల్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# హరీశ్ రావును అరెస్టు చేయొద్దు... తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రికి స్వల్ప ఊరట

### చక్రధర్ గౌడ్ కు నోటీసులు పంపిన హైకోర్టు

**హరీశ్ రావు క్వాష్ పిటిషన్ పై విచారణ**

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీశ్ రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు హరీశ్ రావుపై కేసు నమోదు చేశారు. అయితే, ఈ కేసులో హరీశ్ రావును అరెస్టు చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు గురువారం నాడు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, కేసు దర్యాప్తులో పోలీసులకు సహకరించాలని హరీశ్ రావుకు సూచించింది. ఈ వ్యవహారానికి సంబంధించి చక్రధర్ గౌడ్ కు నోటీసులు జారీ చేసింది.పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమని ఆరోపిస్తూ హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తప్పుడు కథనాల ఆధారంగా తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆయన అభ్యర్థించారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎప్పుడో జరిగిపోయిన వ్యవహారమని గుర్తుచేస్తూ, చక్రధర్ గౌడ్ ఇంత ఆలస్యంగా ఫిర్యాదు చేయడం వెనక రాజకీయ కక్ష సాధింపు కోణం ఉందని వాదించారు. ఫిర్యాదులోని అంశాలపై కనీసం ప్రాథమిక విచారణ కూడా జరపకుండా పోలీసులు తనపై కేసు నమోదు చేశారని ఆరోపించారు.ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అరెస్టు చేస్తే తన రాజకీయ జీవితం, వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతింటాయని కోర్టుకు విన్నవించారు. ఈ పిటిషన్ పై ఫిర్యాదు జరిపిన హైకోర్టు... తాజాగా హరీశ్ రావుకు ఊరట కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది.



# ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ ఎన్నికలు

### పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపే దానికి కృషి చేయాలి. బిహుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బితెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 05బి హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన రాహుల్ ను అభినందించిన వొడితల ప్రణవ్ ..హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన చల్లూరి రాహల్ భారీ మెజార్టీతో గెలవడంతో ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ రాహుల్ తిప్పారపు సంపత్, ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 28 మంది అభ్యర్థులు పోటీ పడగా చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలిన రాహుల్ కు వొడితల ప్రణవ్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రణవ్,మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎవరి పైరవులు,సిఫార్సు లేకుండా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు జరిగాయని దీనికి నిదర్శనమే ఎన్నికలతో రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్,మాజీ మండల అధ్యక్షులు కొలువురి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

### ప్రజాస్వామ్యంలో అరెస్టులు సరికాదు

### హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్....

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ హైదరాబాదులోతన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక -శ్రీనివాస్ అన్నారు...తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని... పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇయ్యడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికేవదిలేస్తున్నామన్నార...ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు.ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు...కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు,మక్కపల్లి,కుమారస్వామి, బిఆర్ఎస్వి నాయకులు విడపు,అనురాగ్,శివసాయి,గాలి సాయి,అనుదీప్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి విజ్ఞాన్ మంతాన్ ( వివిఎం ) లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5)**

ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం 2024-2025 లో దేశవ్యాప్తంగా విద్యార్థి విజ్ఞాన్ మంథాన్ ప్రదీప పరీక్ష గత మాసం నవంబర్లో 23 ,27,తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగినది.మన తెలంగాణ రాష్ట్రంలో 5,312 మంది విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఈ పరీక్షకు హాజరు కావడం జరిగినది .ఇందులో 128 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోనీ వివిధ జిల్లాల నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు..ఇందులో మన కరీంనగర్ జిల్లా నుండి పారమిత హెరిటేజ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న అన్యా రమెన్ లారెల్ స్కూల్ నుండి 10వ తరగతి చదువుతున్న అద్వైత్ వర్మ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యారు. వీరు ఈ డిసెంబర్ మాసంలో 15వ తారీకు ఆదివారం రోజున నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఘట్కేసర్, హైదరాబాద్ లో ప్రయోగాల పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని ఉమ్మడి జిల్లాల విద్యార్థి విజ్ఞాన్ మంతన్ సమన్వయకర్త శ్రీ బి.ఓదెలు కుమార్ తెలిపారు.ఇందులో నుండి జాతీయ స్థాయికి 10మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఓదెలు కుమార్ వివరించారు.





# హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ గురువారం రోజున విలేకుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..బంజారాహిల్స్ సిఐని తనపై ఫోన్ టాపింగ్ జరుగుతుందని ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లిన పాడి కౌశిక్ రెడ్డిని సిఐ పట్టించుకోకుండా వెళ్లడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే వస్తుండడం చూసి సిఐ ఎలా వెళ్తారని ఫిర్యాదు తీసుకోమని అడిగినా కూడా నాకు పని ఉంది అని బయటికి వెళ్తున్నానని పట్టించుకోకుండా వెళ్తున్న క్రమంలో సీఐ వాహనానికి అడ్డుగా నిలబడి ఎమ్మెల్యే ఫిర్యాదు తీసుకోవాలని కార్యకర్తలు కోరారు అని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేకు కనీసం గౌరవం ఇవ్వకుండా వెళ్లిపోవడం ఏంటని మండిపడ్డారు. ఆ విషయాన్ని పట్టుకొని ఎమ్మెల్యే పై 20 మంది కార్యకర్తలపై కూడా కేసు నమోదు చేశారు అని,గురువారం రోజున ఎమ్మెల్యే నివాసం కి వెళ్లి తలుపులు కొట్టి ఒక ఎమ్మెల్యే అని చూడకుండా దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కౌశిక్ రెడ్డి ని పరామర్శించడానికి వెళ్లినటువంటి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కూడా అరెస్టు చేశారని, ఇది ప్రజాస్వామ్యమా లేక అప్రజస్వామిక పాలన అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని లేనియెడల పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలయ్య,సురేందర్ రెడ్డి ,మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా పోలీస్ స్టేషన్ ని సందర్శించిన

## ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబి.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5 )**

పోలీస్ శాఖలోని పలు విభాగాల్లో ఆరు నెలల పాటు శిక్షణ పొందేందుకు కరీంనగర్ కమీషనరేట్ కు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబిను కేటాయించారు. శిక్షణలో భాగంగా గురువారం నాడు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబి మహిళా పోలీస్ స్టేషన్ ను షీ టీం కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషన్ లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, కౌన్సిలింగ్, పలు రికార్డులను పరిశీలించారు. షీ టీం ల విధులు, వాటి పని తీరు, మహిళల భద్రత , ఆడవారిని వేదించే ఆకతాయిలను పట్టుకోవడం , హాట్ స్పాట్ ల గుర్తింపు,మహిళల విద్యార్థినుల భద్రతకు " షీ టీం"లు నిర్వహించే అవగాహనా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. గురువారం నాడు స్థానిక సెయింట్ జాన్ పాఠశాలలో "షీ టీం" ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు...కరీంనగర్ లోని స్థానికంగా గల షీ టీం ల హాట్ స్పాట్ లను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించారు...కార్యక్రమం లో మహిళా పోలీసు స్టేషన్ షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









# జాతీయ కరాటే లో బంగారు పతకం సాధించిన జన్ను కావ్య కు ఘన సన్మానం..

## ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి. సునీల్ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5**

కరాటే పోటీల్లో గ్లోబల్ చోటొఖాన్ దూ ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కె జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొంది డిసెంబర్ ఒకటిన బి..యం.ఆర్ కరాటే అకాడమి వరంగల్ లోని జకరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కరాటే పోటీలలో పలు రాష్ట్రాలు పాల్గొనగా జమ్మికుంట పట్టణం మారుతి నగర్ కు చేసిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య ను అభినందించిన సెయింట్ జోసెఫ్స్ హై స్కూలు కరస్పాండెంట్ సునీల్ కుమార్.ఈ డిసెంబర్ ఒకటిన లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకం అందుకున్న సంధర్భంగా గురువారం.జమ్మికుంట సెయింట్ జోసెఫ్స్ హై స్కూలు కరస్పాండెంట్ సునీల్ కుమార్ జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన జన్ను కావ్య మెడలో,బంగారు పతకాన్ని మెడలో వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా...సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ...నేటి సమాజంలో ఆడపిల్లలను బయటికి పంపించలేని తల్లిదండ్రులు ఉన్నప్పటికీ జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతి నగర్ లో నివాసముంటున్న జన్ను రమేష్ మాత్రం తన బిడ్డ కావ్యను నిర్భయంగా గత 8 నెలలుగా హుజురాబాద్ గ్లోబల్ షోటోకాన్ కరాటే దు ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ మాస్టర్ జలీల్ వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ ఇప్పించడం అభినందనీయం అని కొనియాడారు.కావ్య జాతీయ కరాటే పోటీలలోనే కాకుండా అంతర్ జాతీయ పోటీలలో పతకాలు తీసుకువచ్చి దేశం గర్వ పడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.అదే విధంగా విద్యార్థినీ,విద్యార్థులు యువతి యువకులు ఎలాంటి చెడు వ్యసనాలకు



లోను కాకుండా తమ తల్లిద%శీ%ద్రులు ఎంతో నమ్మకంతో స్కూల్స్,కాలేజీలకు పంపుతున్నప్పటికి కొంత మంది పిల్లలు జల్సాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు.చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన స్పోర్ట్స్, గేమ్స్, కరాటే లాంటివి నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్ జాతీయ,పోటీలలో పాల్గొని తమ తల్లదండ్రులకే కాకుండా చదువుకున్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కి , పుట్టిన ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు,తీసుకురావాలని, తమ తల్లిద%శీ%ద్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా సన్మార్గం పయాణించాలని కోరారు.అనంతరం,కరాటే మాస్టర్ జలీల్ ను సెయింట్ జోసెఫ్స్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణు గోపాల్, క్లాస్ టీచర్ రాధిక , జాన్, అంతర్జాతీయ క్రీడాకారులు, గ్లోబల్ షోటోకాన్ కరాటే దూ ఇండియా కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు,అంబాల ప్రభాకర్ (ప్రభు) పాల్గొన్నారు.

# నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షారుఖ్

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 5**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ షారుఖ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా షారుఖ్, మాట్లాడుతూ.. యువతను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు..తనకు మద్దతు పలికిన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్,శంకరపట్నం మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.



# ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యొక్క వివరాలు అందించాలి

## సిద్దిపేట ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించిన

## యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం సిద్దిపేట జిల్లా నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి 05డిసెంబర్**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ ఎంఈఓ కార్యాలయంలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొన్ని కార్పొరేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా నాలుగైదు బ్రాంచీలు నడుపుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా కార్పొరేట్ యాజమాన్యాలపై ప్రేమ చూపిస్తూ వారికి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. సాధారణంగా వినతి పత్రాలు ఇచ్చిన కూడా కార్పొరేట్ పాఠశాలల యొక్క ఏలాంటి వివరాలను కూడా ఇవ్వడం లేదు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్ల అడుగులకు మడుగులు ఒత్తుతున్నాయే తప్ప కనీసం వారి నెత్తిమీద మొట్టికాయలు వేసిన పాపాన పోలేదు. గతంలో కూడా కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ డిపో లు, బట్టల షాపుల అవతారం ఎత్తి విద్యార్థుల యొక్క స్కూల్ యూనిఫాంలు, పుస్తకాలను అమ్మి సొమ్ము చేసుకున్నాయి. వీటి పైన ఎన్నో కార్యక్రమాలు చేసి వాటిని సీజ్ చేపిచ్చినా కూడా మాకు ఎలాంటి సమాచారం లేకుండా వాటిని తిరిగి తెరుచుకోవడానికి అనుమతులను ఇచ్చాయి. పేరెంట్స్ కమిటీలు వేసి ఫీజులను పెంపును నిర్ణయించాల్సి ఉండగా ఎక్కడ కూడా ఈ విధానాన్ని అమలు చేయట్లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దోపిడీని అరికట్టడానికి, వాటిని సరైన దారిలో పెట్టడానికి ఈ సమాచార హక్కు చట్టం దరఖాస్తు ఉపయోగపడుతుందని, దీని ద్వారా రాబోయే సమాచారంతో మరింత బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, శశిధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు...






# భారత రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు డిఎంఆర్ కే స్ వైపే మొగ్గు.

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 5**

భారతదేశవ్యాప్తంగా రైల్వే శాఖలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ అనుబంధ సంఘమైన దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ( డి ఎం ఆర్ కే స్) వైపు కార్మికులు మొగ్గు చూపుతున్నారని బి ఎం ఎస్ నేతలు తెలిపారు .గురువారం రోజున బి ఎం ఎస్ నేతలు కరీంనగర్ లో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్లోని కరీంనగర్ కార్మికులందరూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి , ఓబీసీ అసోసియేషన్, ఆర్ కె టి ఎ, ఏఐఆర్టియు , , ఎస్ సి ఎస్ ఆర్ టీ ఏ , రైల్వే ఇంజనీరింగ్ ఫెడరేషన్, ట్రైన్ కంట్రోల్ మేనేజర్ అసోసియేషన్ మద్దతుతో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం దూసుకుపోతుందని, కచ్చితంగా సంఘం ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు రైల్వే నాయకులు జడ్ డబ్ల్యూ సి మెంబర్ బొమ్మనవేని చంద్రమౌళి, డివిజన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ పోతరవెన కుమారస్వామి, బూర్ల తిరుపతి, కొత్త శ్రీనివాస్ లను కలిసి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,కరీంనగర్ జిల్లా నాయకులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నిస్తే కేసులు పెడతారా... కాంగ్రెస్ ప్రభుత్వమే శాశ్వతం కాదు...

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మాజీమంత్రి హరీష్ రావు గారి అరెస్టును తీవ్రంగా ఖండించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్... హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీష్ రావు గారికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు , ఎమ్మెల్సీ కవిత గారు, ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారు ...కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు...రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది... కచర ప్రభుత్వానికి ప్రజా కోర్టులో సంకెళ్లు తప్పవు...పోలీసుల పనితీరు మార్చుకోవాలి... కాంగ్రెస్ నేతలకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అయ్యింది...సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల తో పోలీసులు తప్పులు చేస్తున్నారు ...రాజకీయ పార్టీలను అణిచివేసే దోరనితో వ్యవహరిస్తున్నారు ...ఏడాది దుర్మార్గపు పాలనపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు...అధికారులందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదు...రాష్ట్రంలో రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు ఆయన పతనం మొదలైంది... వెయ్యి మంది రేవంత్ రెడ్డిలు ఒకటైన బిఆర్ఎస్ పార్టీని ఏమి చేయలేరు...బీఆర్ఎస్ ను ఎంత అనాచివేయాలని చూస్తే అంత తిరుగుబాటు లేస్తుంది ఖబర్దార్ రేవంత్ రెడ్డి అంటు హెచ్చరించారు....





# అధికారం కోసం కాంగ్రెస్ గ్యారంటీల గారడి చేసింది..

# ప్రజా పాలన ఫెయిల్...

## రైతు భరోసా ఇవ్వకుండా, అరకోర రుణమాఫీ చేసి రైతు పండుగ పేరిట డ్రామాలు చేస్తుంది.

6గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..

వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది..

కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు...

ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...?

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5**

కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున మానకొండూర్ , హుజురాబాద్ నియోజకవర్గాల సభలు ఆయా నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు కరివేద మహిపాల్, అలివేలు సమ్మిరెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా సభల కు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు.ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..?నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంర్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## శంకర్పల్లి మున్సిపల్ లో అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య

**డిసెంబర్ 5 తెలుగు వెలుగు**



రేపు అనగా శుక్రవారం పర్యటన సింగపల్లి మున్సిపల్ చైర్పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పాల్గొనాలని కోరడం జరిగింది.??రేపు(06/12/2024) శుక్రవారం రోజు మన ప్రియతమ నాయకులు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పర్యటన వివరాలు.. ??ఉదయం 10:00 గంటలకు శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తారు... ఉదయం 10:15 గంటలకు శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలలో పాల్గొంటారు.





## నిషేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు

### టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్

**తెలుగు వెలుగు డిసెంబర్ 5**

**ఆదిలాబాద్ బ్యూరో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా**

ఎస్పీ., డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వాంకిడి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలం సవాతి గ్రామం లో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సవాతి గ్రామంలోని ఒక ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన షిండే .శంరావు %ం/శీ% చిన్నూ, కులం భారే, ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత డ్రై గంజాయి 1600 గ్రాములు (1.6 కేజీ) సుమారు విలువ 40,000/- లభ్యమయ్యాయి . సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి వాంకిడి, ఆసిఫాబాద్, కరీంనగర్ లోని పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు.గంజాయి నీ మరియు నిందితున్ని వాంకిడి పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. వెంకటేష్ పీసీ లు మధు, రమేష్, దేవేందర్, సంజీవ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## చిగురుమామిడి మండలం అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్ కు ఘన సన్మానం.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5 )**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అధ్యక్షుడిగా బోయిని వేణు గోపాల్ భారీ మెజారిటీ తో గెలిచిన సందర్భంగా హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిగురుమామిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకోగా సీనియర్ నాయకులు వేణు నిశాలువాతో సన్మానం చేసి స్వీటు తినిపించి ఇలాగే కాంగ్రెస్ పార్టీ లో భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు ఇంకా అధిరోహించాలని హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దీన్ , యువజన నాయకులు వరుకొలు సంతోష్ , గొట్టే రఘు బాబు, జిల్లాల రమేష్ ,మండల నాయకులు కవ్వంపల్లి సంజీవ్, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## మరో సారి పెద్దపులి హల్ చల్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 05**

చింతలమనెపల్లి మండలం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉమ్మడి కౌటాల మండలం రన్వెల్లి గ్రామానికి సమీపంలో గల కుర్తా వద్ద రాత్రి సమయంలో పెద్ద పులి మేకల దొడ్డిలో చొరబడి ఒక్క సారిగ దాడి చేయడంతో రన్ వెల్లి గ్రామానికి చెందిన దండిగ బాపు, బింకర్ శంకర్, రామగిరి శంకర్ లకు చెందిన ఇరవై ఐదు మేకలను చంపివేసిన పెద్దపులి.పూర్తి సమాచారం మరికాసేపట్లో తెలియాల్సి ఉంది



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో**

**కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ కౌటాల డిసెంబర్ 5**

ప్రపంచ నేల ( మృత్తికా ) దినోత్సవం సందర్భంగా కౌటాల మండలంలో వ్యవసాయ అధికారి సమక్షంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మట్టి నమూనాలు పొలం నుంచి ఎలా సేకరించాలి, ఆ నమూనాను ఎలా తయారు చేయాలో రైతులకు వివరించారు. మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల మోతాదు సిపారసు చేయొచ్చు అని వివరించారు.

అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెందూర్ ప్రేమలత, వ్యవసాయ విస్తరణ అధికారులు అంజన్న, ఘన్ శ్యామ్, కవిత, కల్పన, ఆదిత్య వర్ధన్, బి.సిద్దార్థ, రష్మిత రైతులు పాల్గొన్నారు.



## బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చండి గ్రామంలో ఇటీవల ప్రమాదనికి గురైన నిజ్జని రమేష్ కొడుకు శ్రీకాంత్ చికిత్స నిమిత్తం 5వేల రూపాయలు అదే విధంగా నిజ్జని రమేష్ తండ్రి నిజ్జని చంద్రయ్య మృతి చెందగా దశదిన కర్మ కార్యక్రమనికి ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, వెంకట్ రెడ్డి,నర్సారెడ్డి,ఆంజనేయులు, లచ్చయ్య,మహేష్,చాకలి మల్లయ్య, బిక్షపతి, కృష్ణ,వీరేష్,తలారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు... మాజీమంత్రి హరీష్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... సీఎం డౌన్ డౌన్ అంటూ... హరీష్ రావును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు... హరీష్ రావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు... అక్రమ కేసులు బనాయించి వేధిస్తే యావత్ తెలంగాణ అగ్నిగుండంగా మారి ప్రభుత్వంపై తిరగబడుతుందని హెచ్చరించారు...అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు అన్నారు...ప్రజాపాలన కాదు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు...కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్వి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు...






## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుని పరామర్శించిన బండి రమేష్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీరావును గురువారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి సీఈవో యోబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయస్థితి లేదని బాబ్జి కోరుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను రమేష్ పరామర్శించారు. తమ ఆసుపత్రిలో అన్ని వైద్య విభాగాల్లో అతి తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా యోబు రమేష్ కి వివరించారు. ఆసుపత్రి డాక్టర్ కమలాకర్ తో రమేష్ సమావేశ మయ్యారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. బండి రమేష్ వెంట పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, బచ్చు మల్ళీ, రమణ, మధు, నలిని కాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్బి కాలనీలో లోన్ సేల్స్, డిస్ట్రిబ్యూటర్ కార్యాలయన్ని ప్రారంభించిన

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని సాయిబాబా టెంపుల్ దగ్గర ఆంధ్రో మేధా లోన్ డిస్ట్రిబ్యూటర్ అధినేత కృష్ణ యాదవ్ కొల్లి, సుతారీ క్రాంతి కుమార్ , నాగరాజు గుంటపల్లిల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేరోట్కో వెస్టోన్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్ ,శంకర్ రావు , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.




## తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దు

### ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, పార్థసారథి వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ , పార్థసారథి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. ధాన్యం తేమ శాతం 17% నుంచి 25% వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల దగ్గర్నుంచి ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మిల్లర్లు ఎవరైనా సరే తేమ శాతం ఎక్కువ ఉందని రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాల్లో వారితో పాటు మిల్లర్లు కూడా ఒకళ్ళు అందుబాటులో ఉండాలన్నారు. తేమశాతం పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. గత వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు గాని డబ్బులు రైతులు ఎకౌంట్లో పడేవి కాదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వస్తున్నామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. వర్షాలకు రైతులు కొంతమంది ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పంట కొనుగోలు చేస్తున్నామన్నారు. మిల్లర్లు అవకతవకలు చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. రైతులెవరు నష్టపోవద్దని.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు కూడా డబ్బులు పడతాయో లేదో తెలిసేది కాదన్నారు. వైసీపీ పార్టీ నాయకులు బ్రోకర్లు అవతారమెత్తి రైతులను మోసం చేశారని నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేమూరు నియోజకవర్గంలో పట్టపగలే లైట్లు వెలుగుతుండడంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా పగటి పూట విద్యుత్ దీపాలు వెలగడాన్ని ఫోటోలు తీసి పంపిస్తున్నారని తెలిపారు. విద్యుత్‌ను అవసరాల మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్‌ను వృథా చేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగటి పూట కూడా విద్యుత్ దీపాలు వెలగడంతో సంస్థపై భారం పడుతోందన్నారు. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.



## ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి..

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి..**

**ప్రతి పట్టభద్రుడు డిసెంబర్ 09 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి.**

**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5)**

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు...గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని.. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని.. వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు..రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..

**డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని .కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని..ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు..ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్‌లి చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు. అని పేర్కొన్నారు.





## అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 5**

మంచిర్యాల జిల్లా-బెల్లంపల్లి అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని పలుచోట్ల బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా తమ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సాయి భోజన్ పంచినందుకు ఆనందంగా ఉందని అన్నారు.

**ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవలు**

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఈ ఐదు సంవత్సరాలలో ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని ఫస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో నిత్యాన్న దాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు రోగులకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే మారుమూల గిరిజన గ్రామాల్లో వివిధ సందర్భాలను బట్టి మహా అన్నదాన కార్యక్రమాలతో పాటు పేదలకు దుప్పట్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు సైతం చేస్తున్నట్లు తెలిపారు. మునుముందు కూడా తమ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.

**అన్నదానం చేద్దాం**

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని బాయజమా సాయి సేవ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం సేవే మార్గంగా ట్రస్ట్ కొనసాగుతుందని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య త్ర విద్య త్రయాక్షర్ సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు పాల్గొన్నారు. అన్నదానం చేయాలనుకునేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లలో ట్రస్ట్ మేనేజర్-8106550532, ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించగలరని కోరారు.





## బస్సుల సంఖ్య పెంచి,సమయానికి,బస్సులను నడిపించి,ప్రయాణికుల సమస్యలను పరిష్కరించండి.

**కరీంనగర్ వన్ డిపో ట్రాఫిక్ సిఐ హిమబిందు కి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 5**

పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ..వీణవంక, చల్లూరు,పచ్చునూరు గ్రామాల నుండి నిరుద్యోగులు కరీంనగర్ పట్టణ కేంద్రంలో ప్రైవేట్ షాపులలో కార్మికులుగా పనిచేస్తున్నారు,రాత్రి సమయాలలో ఆడపడుచులకు సమయానికి బస్సులు రాక వారు గమ్య స్థానాలకు వెళ్ళక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు...ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సును జమ్మికుంట కు సమయానికి నడిపే విధంగా,వీణవంక మండల కేంద్రంలో ఆర్టీసీ సిబ్బందిని కేటాయించి పర్యవేక్షించాలి ఒకేసారి నాలుగు ఐదు బస్సులు వెళ్లడం వల్ల ప్రయాణికులు సమయానికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు,నిలిపివేసిన గ్రామాలకు బస్సులను పునరుద్ధించాలి,విద్యార్థులకు సరిపడే అంత బస్సులను నడిపించాలి, ప్రయాణికుల కు విద్యార్థుల ఆర్టీసీ బస్సు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు..కార్యక్రమంలో శ్రీనివాస్, రచన పరశురాం, శ్రీకాంత్, సృజన, సునీల్, తిరుమల, శంకరమ్మ, అజయ్, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

1.శివంపేట మండలం పోతుల బొగుడా గ్రామంలో చాకలి నర్సయ్య మృతి చెందిన అ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5వేల రూపాయలు అందించడం జరిగింది. 2.అలాగే మంద నాగులు మృతి చెందిన ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాని నాగరాజు గౌడ్,పత్రాల శ్రీకాంత్ గౌడ్ ,స్వామి గౌడ్ ,అంజి,అశోక్ ,మైసయ్య ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా :






**తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి వెన్నెల గద్దర్..**

**పదేండ్ల పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను మోసం చేసింది : దరువు అంజన్న..**

**కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని భావిస్తున్నాం : అనుమోజు వెంకన్న..**

**గద్దర్ వారసత్వానికి పదవి దక్కడం హర్షనియం:కిరణ్**

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు.రవీంద్ర భారతి వేదికగా చైర్మన్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని,2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అప్రజాస్వామ్యంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని భావోద్వేగంతో అన్నారు.దొర పరిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు.తెలంగాణ సంస్కృతిక సారథిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు ఉన్నారని వారిని దుయ్యబట్టారు.గతంలో చైర్మన్ గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలను,నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు.సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా,పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు.తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు.సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు.ప్రభుత్వంతో మాట్లాడి మీ సాధక బాధకాలు వారికి వివరించి తప్పక మీకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు.పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు..

## శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు చర్య అక్రమ అరెస్టులు శోచనీయం...

### మాజీ కార్పొరేటర్ రంగారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి పోలీసులు వచ్చినారని తెలిసిన వెంటనే మద్దతుగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నియోజకవర్గ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళితే అక్కడ నుంచి అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగ రావుని ఇతర టిఆర్ఎస్ నాయకులను తరలించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయిన వారికి మద్దతుగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వెళ్లారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి నిన్న ఆయన ఫోను టాప్ చేస్తున్నారని కంప్లైంట్ ఇవ్వడానికి వెళ్తే అక్కడ పోలీసు వారు దురుసుగా ప్రవర్తించి ఆయన అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందనీ ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతూ ఇంకొక వైపు ప్రతిపక్షాలు గొంతు నొక్కుతున్నాడనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని అన్నారు. చెప్పేదేమో ప్రజాపాలన జరుగుతున్నదేమో రాక్షస పాలన అసలు మీ ప్రజాపాలన ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యము ఏడవ గ్యారెంటీ అని అన్నారు. ఆరు గ్యారెంటీలు నెరవేర్చలేదు దాంతో పాటు ఏడవ గ్యారెంటీ కూడా చేయట్లేదు హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజల పక్షాన అడగడం ప్రతిపక్షంగా మా బాధ్యత కాదా ప్రతిపక్షం ఎమ్మెల్యేలు ఏదైనా అడిగితే అరెస్ట్ చేస్తున్నారు. ఇందిరమ్మ పాలనని దేశంలో పెట్టిన అప్పటి ఎమర్జెన్సీ కంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టే ఎమర్జెన్సీ దారుణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు, మరబోయిన రవి యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారిని సత్కరించిన శేరి సతీష్ రెడ్డి...

తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఎన్నికల్లో గెలుపొందారు. యువజన మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా, మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపు పొందగా వారిని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ బాలమంచి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల సందర్శన...

తెలుగు వెలుగు ప్రతినిధి

జవహర్ బాలమంచ్ సంస్థ ఆద్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభను 120 మంది విద్యార్థిని,విద్యార్థులు సందర్శించరు.ఈ సందర్భంగా శాసనసభ పనితీరును విద్యార్థులకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో %ూఖజ% చైర్మన్,షాద్ నగర్ శాసనసభ్యులు కే.శంకరయ్య, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు,రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి, రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ సునీల్ యాదవ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు వి జగదీశ్వర్ గౌడ్ గురువారం అందజేశారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ దీనబందు కాలనీ లో నివాసం వుండే బేగరి సరోజ(53) మరియు శివనగర్ లో నివాసం ఉండే తమ్మలి శ్రీనివాస్ (48) అనారోగ్యం తో హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయగా బేగరి సరోజ కు 60,000, తమ్మలి శ్రీనివాస్ కు 45,000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కావడం జరిగింది.. ఆ చెక్కులను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సరోజ భర్త బేగరి దశరథ్ మరియు శ్రీనివాస్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దత్తులూరి అశోక్,మాచర్ల విష్ణు,రఘు గౌడ్,శంకర్ రావు,పరుశురాం, అరుణ్,,రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్ , గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఐ ఎన్ టి యు సి అఫిలేటెడ్ యూనియన్స్ కాన్ఫరెన్స్ రావలసిందిగా ఆహ్వానం...

తెలుగు వెలుగు ప్రతినిధి

ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి అధ్యక్షతన ఈనెల 7వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరపతలపెట్టిన తెలంగాణ ఐఎన్టియుసి అఫిలేటెడ్ యూనియన్స్ కాన్ఫరెన్స్ కు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను రాష్ట్ర ఐఎన్టియుసి ఆఫీస్ బేరర్స్ ఎరగానీ నాగన్న గౌడ్, వి భాస్కర్ రెడ్డి ,బి విజయకుమార్ యాదవ్ తదితరులు ఆహ్వానించారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

తెలుగు వెలుగు ప్రతినిధి

గురువారం నాడు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయములో కృష్ణారావు చేతులు మీదుగా కూకట్ పల్లి నియోజక వర్గం కు చెందిన 24 మంది లబ్ది దారులకు సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 979 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూత ఇస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.



## కెపిహెచ్బి కాలనీలో సురిచి స్వీట్ హౌస్ను ప్రారంభించిన

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కె. పి. హెచ్.బి కాలనీ డివిజన్ లో సురుచి స్వీట్స్ హౌస్ ని యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచి శుభ్రతతో పాటు రుచికరమైన సీట్లను వినియోగదారులకు అందించినప్పుడే వారి నుండి మన్ననలు పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస రావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పిఎస్ఆర్కే భగవాన్, మాజీ కేంద్రమంత్రి మల్లిపూడి పల్లంరాజు, గోపాలం ఎస్ జి రావు రాము తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ఐఆర్ లో ఏ1గా జగన్ రెడ్డి ఉండాల్సింది

## కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయటపెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు. కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు. రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్ లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా? ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి... అని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

..............



# ధాన్యం కొనుగోలు సాఫీగా సాగాలి

ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు

నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు

ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు

1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు

సీఎం చంద్రబాబు వెల్లడి

ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం సమీక్ష

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. 1.51 లక్షల మంది రైతులకు రూ. 2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడింది. నిబంధనల ప్రకారం తేమ శాతం 17 అయితే.. దీనికి మరో 5 శాతం కలిపి రైతులకు మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని మిల్లర్లను ప్రభుత్వం ఆదేశించింది. రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించింది. ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కంకిపాడు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ, నగదు చెల్లింపు ప్రక్రియపై రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ అవస్థలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ధాన్యం ధరను తగ్గిస్తున్నారని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తేమ నెపంతో మద్దతు ధర కంటే మూడు వందల మేర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై ఏపీ ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. వికేంద్రీకరణ విధానంలో రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈ- పంట, ఈకేవైసీ ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కామన్ వెరైటీ ధాన్యం కనీస మద్దతు ధర రూ. 2,300, గ్రేడ్ ఏ రకం కనీస మద్దతు రూ. 2,320 చెల్లించాలని స్పష్టం చేసింది. ఖరీఫ్ సీజన్‌లో 37లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.



# ఏపీ ప్రభుత్వంతో గూగుల్ మధ్య కీలక ఒప్పందం

మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందాలు

టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుడుగు

ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి నారా లోకేశ్ వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.



# రేషన్ అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దు

పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..

తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.



# త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తా..

చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తానని కేంద్రమంత్రి తెలిపారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. ఢిల్లీలో గృహప్రవేశం సందర్భంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మీడియా ప్రతినిధులకు గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. దీంతో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిదని.. దీనిని 2027 నాటికి పూర్తిచేస్తామని ఢిల్లీలో కేంద్రమంత్రి తెలిపారు. కాగా జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభంకాబోతోంది. దీన్ని 2026 మార్చి కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 70వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా ఉండబోతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయి. అయితే రివర్స్ టెంటర్ కారణంగా పదిహేడు నెలల పాటు నిలిచిపోయాయి. జగన్ పాలనలో ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగని పరిస్థితి. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 71.93శాతం 2014-2019 మధ్య టీడీపీ హయాంలో పూర్తి అయితే.. ఆ తరువాత ప్రభుత్వ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని పార్లమెంటులో గణాంకాలను అందజేశారు.



# ఆ చిప్ లు కొనుగోలు చేయొద్దంటున్న చైనా

చైనా, అమెరికా మధ్య ఆధిపత్య పోరు

చైనా కంపెనీలకు పారిశ్రామిక సంఘాలు, సమాఖ్యల సూచన

ఎన్ విడియా, ఇంటెల్, ఏఎండీ చిప్ లు కొనుగోలు చేయొద్దని సలహా

**తెలుగు వెలుగు ప్రతినిధి**



వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు... ఇలా అనేక అంశాల్లో అమెరికా, చైనా మధ్య ఎప్పటినుంచో ఆధిపత్య పోరు జరుగుతోంది. ప్రభుత్వాల మధ్య స్పర్థల కారణంగా కంపెనీలు ఇబ్బంది పడుతుండడం తెలిసిందే. తాజాగా, చైనాకు చెందిన నాలుగు పారిశ్రామిక సమాఖ్యలు, సంఘాలు తమ దేశ కంపెనీలకు కీలక సూచనలు చేశాయి. ఎన్ విడియా, ఇంటెల్, ఏఎండీ వంటి అమెరికా సంస్థలు రూపొందించిన చిప్ లను వాడొద్దని సలహా ఇచ్చాయి. అమెరికా కంపెనీలు తయారు చేసిన చిప్ లను కొనుగోలు చేసేముందు వాటి విశ్వసనీయత, భద్రత గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని దేశీయ కంపెనీలకు స్పష్టం చేశాయి. అమెరికా కంపెనీల నుంచి కొనుగోలు చేసే బదులు, వాటికి ప్రత్యామ్నాయంగా దేశీయంగా పలు పరిశ్రమలు రూపొందించే చిప్ లను వినియోగించాలని పారిశ్రామిక సంఘాలు సూచించాయి. ఎగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ ఎన్ విడియా, ఇంటెల్, ఏఎండీ వంటి సంస్థలు చైనాలో తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నాయి. ఇప్పుడు చైనా పారిశ్రామిక సంఘాలు, సమాఖ్యలే నేరుగా సూచనలు చేసిన నేపథ్యంలో, ఆయా అమెరికన్ కంపెనీలకు ఇబ్బందికరంగా మారనుంది.

# చిరుతను పట్టుకుని.. గొంతునొక్కి చంపారు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పలువురిపై దాడి చేసి గాయపర్చిన చిరుతను స్థానికులు పట్టుకున్నారు. ఆ తర్వాత దారుణంగా ప్రవర్తించారు. దాని గొంతునొక్కి చంపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్దా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో చిరుతపులి కనిపించింది. కొంతమంది యువకులు దానిని వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది.



# తప్పులు చేస్తే ఉపేక్షించం

## యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది

### నూతన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

### జీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా

### 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ చైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.టీజీపీఎస్సీ చైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.



# ఎస్సై హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి..

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ములుగు జిల్లాలో ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్యలో ట్విస్ట్ చోటు చేసుకుంది. హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఏడు నెలల కిందట హరీష్‌కు ఓ యువతి అనుకోకుండా ఫోన్ చేయగా, మాటామాటా కలిసి.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ చాట్ చేసుకునేవారు. హైదరాబాద్లో చదువుకునే ఆమె వారంలో రెండు రోజులు వాజేడుకు వచ్చి ఉండి వెళ్లేది.. కొంతకాలానికి యువతి బ్యాగ్రౌండ్ వెరిఫై చేయగా.. తను వేరే వాళ్లతో చనవుగా ఉన్నట్లు హరీష్ గుర్తించాడు. దీంతో తన ప్రవర్తన నచ్చక దూరంపెట్టాడు ఎస్సై. ఆపై వేరే యువతితో పెళ్లికి సిద్ధమైయ్యాడు. విషయం తెలుసుకున్న యువతి తనను పెళ్లి చేసుకోవాలని హరీష్ వెంటపడింది. దీనికి హరీశ్ ఒప్పుకోకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతాననంటూ బెదిరించింది. అధికారులకు తెలిస్తే పరువుపోతుందని మనస్తాపంతో హరీష్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడి మృతికి ఆ యువతే కారణమంటూ హరీశ్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో, ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిసెంబర్ 2వ తేదీ ములుగు జిల్లాలోని ముళ్లకట్ట సమీపంలోని ఓ రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని వాజేడ్ ఎస్ఐ హరీశ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తొలుత ప్రచారం జరిగింది. ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలకు దారి తీసింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు విచారణ చేసి అసలు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.




# బాబా సిద్ధిఖీ కంటే ముందు సల్మాన్ హత్యకు షూటర్ల ప్లాన్..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అక్టోబరు 12న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్చి చంపింది. ఆ కేసుపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి.బాబా సిద్ధిఖీపై ఫైరింగ్ చేసిన ముగ్గురు షూటర్లు.. ముందుగా సల్మాన్ ఖాన్ ను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు తేలింది అయితే, అది సాధ్యం కాకపోవడంతోనే సిద్ధిఖీని హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తమ హిట్ లిస్ట్‌లో సల్మాన్ ఖాన్ టాప్‌లో ఉన్నట్లు షూటర్లు విచారణలో వెల్లడించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ముందుగా నటుడిని హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేసుకున్నప్పటికీ.. టైట్ సెక్యూరిటీ కారణంగా సల్మాన్ వద్దకు వెళ్లలేకపోయారు. దీంతో సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి




# జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్ ప్రసాద్‌కి యాక్సిడెంట్

### తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం

### ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్‌ప్రసాద్‌కి గురువారం యాక్సిడెంట్ అయ్యింది. షూట్ నిమిత్తం కారులో రామ్‌ప్రసాద్ వెళ్తుండగా.. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న కారు సడన్‌గా బ్రేక్ వేయడంతో.. రామ్‌ప్రసాద్ కూడా కారుని సడన్‌గా ఆపాల్సి వచ్చింది. దాంతో వెనుక నుంచి అతని కారుని మరో వాహనం ఢీకొట్టడంతో.. రామ్‌ప్రసాద్ తన కారుతో ముందున్న కారుని ఢీకొట్టాడు. ఈ నేపథ్యంలో.. రామ్‌ప్రసాద్ కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే.. అతని కారు బాగా డ్యామేజ్ అయినట్లు తెలుస్తోంది. కారు ప్రమాదం తర్వాత రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా.. సిబ్బంది వచ్చి రామ్‌ప్రసాద్‌కి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనకి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరిది తప్పు? అనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.




# సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

**మీరట్, డిసెంబర్ 5తెలుగు వెలుగు:**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరపున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు. భారత్ కు తిరిగి వెళ్తానని తన సోదరుడు పట్టుబట్టడంతో అతడిని తప్పుడు కేసుల్లో ఇరికించారని సాద్ చెప్పారు.




# సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట.. మహిళ మృతి

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది. తొక్కిసలాటలో తల్లీకొడుకు స్పృహ కోల్పోయారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి పరిస్థితి అదుపు తప్పింది. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా.. కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి అనేక వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది. పోలీసు అధికారులు బాలుడిని తీసుకొచ్చి, %జూ=% చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాలుడి ఛాతిపై చేతులతో సీపీఆర్ చేసి, బాలుడి చేతులు, కాళ్ళను రుద్దడం వంటివి చేశారు. అనంతరం బాలుడిని బేగంపేట్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.




# ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.



# సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సిద్ధిపేట,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

కొండాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. అనంతరం హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి ధర్నా

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్టేషన్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలు పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమయాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యేను కలువకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

............



# రజాకార్లను తలపిస్తున్న రేవంత్ పాలన

## లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు

## మూడవత్ రాంబల్ నాయక్

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ప్రజా పాలన పేరుమీద నయా రజాకార్ల రాజ్యం మళ్లీ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ చూపిస్తున్న జులుం చూస్తే స్పష్టంగా అర్థం అవుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. మీ దుర్మార్గమైన పాలనను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఏడాది కాలంగా మీరు చేస్తున్న దోపిడి చూస్తే ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది.. ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. హరీశ్‌రావును అరెస్టు చేసి భయపెట్టించాలనుకోవడం.. సీఎం మూర?త్వమే. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డితో పాటు మిగతా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.



# కూటమి ప్రభుత్వంపై పోరుకు వైసీపీ సిద్ధం

## తేదీలు ఖరారు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యపై నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ వైసీపీ పోరుబాటకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వంపై నిరసన తేదీలను ఖరారు చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 11న ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని నాయకులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల బీమా పునరుద్దరణ, రూ. 20 వేల పెట్టుబడి సాయం, డిసెంబర్ 27న పెంచిన కరెంటు ఛార్జీలపై , జనవరి 3న ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు.



# శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అనాథప్రేత సంస్కరణలు

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

శ్రీశైల మహాక్షేత్రంలో శివైక్యం పొందిన వారి అంత్యక్రియలను గౌరవప్రదంగా నిర్వహించేందుకు అవసరమైన కైలాస రథాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఈవో చంద్రశేఖర్ ఆజాద్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పరిధిలో దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బందింతో పాటు స్థానికులు, భక్తులు మరణించిన సందర్భాల్లో పార్థీవ దేహాన్ని శానిటేషన్ ట్రాక్టర్లలో తీసుకువెళ్లడం బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి.. కైలాస రథం ఏర్పాటుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అప్పటి వరకు నూతనంగా ఓ ట్రాక్టర్ వాహనాన్ని ఏర్పాటు చేసి అంతిమయాత్రలకు అనుమతించాలని సూచించారు. అదే విధంగా క్షేత్ర పరిధిలో మరణించిన వారిని ఖననం చేయడానికి మాత్రమే అనుమతులు ఉన్నాయని, పూడ్చడంతో పాటు సమాధులు నిర్మాణాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. కాశీ మహాక్షేత్రంలో కూడా మృతదేహాలను కేవలం ఖననం చేస్తున్నారని.. అదే విధంగా పలు అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా పూడ్చడం వంటి సాంప్రదాయాన్ని నిలిపివేస్తున్నారన్నారు. మృతదేహాలను పూడ్చి సమాధులు నిర్మించదలచిన వారు క్షేత్రానికి దూరంగా ఉండే గ్రామాల్లో అంత్యక్రియలు చేసుకునేందుకు కూడా దేవస్థానం వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మల్లమ్మ కన్నీరు డంపింగ్ యార్డు వద్ద 50 సెంట్ల స్థలాన్ని ప్రత్యేకంగా స్మశానవాటికకు కేటాయించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామిఅమ్మవార్ల దర్శనార్థం కాలినడకన వస్తూ మార్గమధ్యలో శివైక్యం చెందిన వారి బంధుమిత్రులకు సమాచారం అందించి వారి స్వస్థలాలకు మృతదేహాన్ని ఉచితంగా చేరవేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా శివ సన్నిధిలో ప్రాణాలు కోల్పోతున్న సాధువులు, యాచకులు, అనాధుల మృతదేహాల అంతిమయాత్రను దేవస్థానం బాధ్యతా హిందూ సాంప్రదాయం ప్రకారం పురోహితులచే అంతిమ సంస్కారాలన్నీ శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో ఆజాద్ తెలిపారు. ఇలాంటి మహత్కార్యాన్ని తలపెట్టిన దేవస్థానం వారికి ధన, వస్తు రూపేణ విరాళాలు ఇచ్చేందుకు దాతలు నేరుగా ఈవో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.



# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

## ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు

- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్దిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు.

ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని



చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో%ా% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%ా% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%ా% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

# ఎంపీ విజయసాయి రెడ్డిపై లుక్ ఔట్ నోటీస్

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డిపై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హాయంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం. దీనిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో విజయసాయిరెడ్డి, విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి.. ఈ ముగ్గురు కీలక నిందితులుగా ఉన్నారు. కేవీ రావు స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేస్తున్నారు. విక్రాంత్ రెడ్డిపై ఇప్పటికే సీఐడీ గురిపెట్టింది. కేవీ రావుతోపాటు మరికొందరి స్టేట్‌మెంట్లు కూడా రికార్డు చేయాలని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. అధికారులు కేసు రిజిష్టర్ చేసిన వెంటనే లుకౌట్ నోటీసులుజారీ చేశారు. ఈ ముగ్గురు విదేశాలకు పారిపోకుండా దేశంలో ఉన్న అన్ని విమానాశ్రయాలకు ఎల్వోసీలు పంపినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. వారిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.



# గన్నవరం విమానాశ్రయంలో విద్యార్థి అరెస్టు

**విజయవాడ, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

గన్నవరం విమానాశ్రయంలో తుపాకీ కలకలం రేపింది. భద్రతా సిబ్బంది తనిఖీల్లో ఓ యువకుడి వద్ద ఓ తుపాకీతో పాటు రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఓ ప్రైవేటు యూనివర్సిటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్టుగా గుర్తించారు. గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్తున్న సదరు విద్యార్థిని భద్రతా సిబ్బంది అనుమానించి తనిఖీ చేశారు. అతని వద్ద బుల్లెట్లు, తుపాకీ లభించడంతో వెంటనే అతడిని గన్నవరం పోలీసులకు అప్పజెప్పారు. దీంతో అతడు ఎవరు, తుపాకీని తనతో తీసుకువెళ్లాల్సిన అవసరం ఏంటనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.




# ఢిల్లీలో కొంత మెరుగు

## పెరుగుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.



# రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకలపై ప్రభుత్వం సీరియస్

**అమరావతి, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

కృష్ణా జిల్లాలో రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకలపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటనలో ఇద్దరు అధికారులు కస్టోడియల్ ఆఫీసర్, టీఏలను సస్పెండ్ చేసింది. లారీల్లో ఎక్కువ బస్తాలు ధాన్యం లోడ్ చేస్తూ..., రికార్డులలో మాత్రం తక్కువ చూపిస్తున్న వైనంపై బుధవారం మీడియా ప్రతినిధులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఈ అవకతవకల ఘటనపై ఆధారాలను స్వయంగా పరిశీలించారు. రైతుల నుంచి ఎక్కువ ధాన్యం సేకరించి..., రికార్డుల్లో మాత్రం తక్కువ చూపిస్తూ... అధికారులు – మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారంటూ రైతుల నుంచి ఆరోపణలు వచ్చాయి. రైతుల ఫిర్యాదులపై గత రాత్రి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని హెచ్చరించారు. రైతుల నుండి నిరంతరంగా ధాన్యం కొనుగోలు జరగాలని ఆదేశించారు. పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా అవకతవకలు ఆధారాలను మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. శాఖపర చర్యలకు ఆదేశించారు. కస్టోడియల్ ఆఫీసర్, టీఏలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వ చర్యలతో అధికారుల్లో కదలిక వచ్చింది. ఫిర్యాదు చేసిన రైతులకు ఎమ్మార్వోల నుంచి ఫోన్లు వెళ్లాయి. వ్యక్తిగతంగా కలిసి సమస్య పరిష్కరించుకోవాలంటూ కొందరు రైతులకు ఎమ్మార్వో ఫోన్ చేశారు. కాగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ మన్‌జీర్ జిలానీ అమూన్ ఆదేశాల మేరకు అధికారులు రైసు మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు, లీగల్ మెట్రాలజీ, పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన 5 ప్రత్యేక బృందాలు బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కృష్ణా జిల్లాలోని రైసు మిల్లుల్లో తనిఖీలు నిర్వహించాయి. ధాన్యం తూకాల్లో కోతలు విధిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖరీఫ్ ముగిసేవరకు ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని సివిల్ సప్లయిస్ అధికారులు తెలిపారు. కాగా 'దళారులకు ధాన్యాన్ని విక్రయించుకోవద్దు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోండి. మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది. 12 గంటల్లో ఖాతాల్లో నగదు జమ చేస్తుంది.' అని రైతులకు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు, ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన ఆయనకు మాజేరు వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన, టీడీపీ




నేతలు స్వాగతం పలికారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల పరిధిలోని పాతమాజేరు, లంకపల్లి, లక్ష్మీపురం, మంగళాపురం అడ్డరోడ్డు, చల్లపల్లి–పెదకళ్లేపల్లి రోడ్డు, కాసానగర్, పెదప్రోలు ప్రాంతాల్లో హైవేపై దారి పొడవునా ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులున్న ప్రతిచోటా వాహనం దిగి సమస్యలు తెలుసుకున్నారు. వర్షానికి ధాన్యం తడవడం, కొద్దిమేర మొలకెత్తటం, తేమశాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టుకుంటున్నామని, తేమశాతం ఎక్కువగా ఉండటంతో మిల్లర్లు ధాన్యం తీసుకోవడం లేదని, తీసుకున్నా తక్కువ ధర ఇస్తున్నారని రైతులు మంత్రికి తెలిపారు. 1262, 1224 రకం ధాన్యం కొనుగోలు చేయటంలేదని ఫిర్యాదు చేశారు. ప్రతి గింజా ప్రభుత్వ మద్ధతు ధరకే కొనుగోలు చేస్తామని, దళారులను ప్రోత్సహించవద్దని, సమస్యలుంటే రైతుసేవా కేంద్రానికి వెళ్లాలని రైతులకు మంత్రి సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని సాయంత్రంలోగా కొనుగోలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తేమ 24శాతం వరకూ కొనుగోలు చేయాలని ఆదేశించామన్నారు. 1262 రకం కొనుగోలుపై ఇప్పటికే మాట్లాడామని, 1224 రకం కొనుగోలులోనూ ఇబ్బందులు లేకుండా చూస్తామని, రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని ఆయన భరోసా ఇచ్చారు. మిల్లర్లు, అధికారులతో ఇబ్బందులుంటే ఆర్డీవో దృష్టికి తేవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని 104 ఉద్యోగులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

# షిండే శకం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

## సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు

**ముంబై, డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.



# ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన

## ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



# ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

## ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.



# రేవంత్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది మీరే: పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

**కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దని సూచన**

**రేవంత్ రెడ్డి పాలన ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆగ్రహం**

**పోలీసులతో రాజ్యమేలే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరిక**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది వారేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దన్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఆయనను పోలీసులు విడుదల చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు చెబుతున్న మార్పు... నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలేనని ఎద్దేవా చేశారు. పోలీస్ స్టేషన్లన్నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు. ఎఫ్ఐఆర్‌లు పోలీస్ స్టేషన్లలో కాకుండా గాంధీ భవన్‌లో తయారవుతున్నాయని ఆరోపించారు.ఎవరి మీద ఏ సెక్షన్లు పెట్టాలి... ఎవరిని అరెస్ట్ చేయాలో గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వస్తున్నాయన్నారు. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి పగబట్టినట్లుగా ఉందన్నారు. ఇది ప్రజాపాలన కాదు... రాక్షస పాలన అని మండిపడ్డారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ఒక్క మంచి పనైనా చేశారా? అని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు... కానీ ఏడో గ్యారెంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు.ఏ నిరుద్యోగ యువతకు మాట ఇచ్చారో అదే నిరుద్యోగుల వీపులను అశోక్ నగర్‌లో పగులగొట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి గిరిజనులపై దాడి చేసి జైళ్లలో నిర్బంధించారన్నారు. రేవంత్ పాలన నాటి ఇందిరమ్మ హయాం నాటి ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. ఇందిరమ్మ లాంటి వాళ్లను కూకటివేళ్లతో పెకిలించిన దేశం మనది అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. పోలీసులతో రాజ్యమేలితే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరించారు.



# ఇవి రోజుకు ఐదు తింటే చాలు... ఆరోగ్యం పదిలం!

**పుట్టగొడుగుల్లో కీలక విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు**

**గుండె జబ్బులు, క్యాన్సర్ ముప్పు తగ్గుతుందన్న నిపుణులు**

**రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులు ఉండేలా చూసుకోవాలని సూచన**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మనిషి ఏంచేయాలన్నా ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరం. ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, మినరల్స్, విటమిన్లు... ఇలా శరీరానికి అవసరమైనవి అందుతుంటేనే ఆరోగ్యంగా ఉంటాం. కాగా, అమెరికా పరిశోధకులు ఆసక్తికర విషయాన్ని తెరపైకి తెచ్చారు. పోషక విలువలు పుష్కలంగా ఉండే పుట్టగొడుగులను తింటే గుండె ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుందని పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుడు రాబర్ట్ బీల్ మన్ అంటున్నారు. బీల్ మన్ పెన్సిల్వేనియా వర్సిటీలో ప్లాంట్ అండ్ మష్రూమ్ ప్రొడక్ట్స్ ఫర్ హెల్త్ విభాగం డైరెక్టర్ గా ఉన్నారు. ఇంతకీ బీల్ మన్ ఏం చెబుతున్నారంటే... రోజుకు 5 పుట్టగొడుగులు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ బారినపడే అవకాశాలు బాగా తగ్గుతాయట. అంతేకాదు, పెద్దల్లో వచ్చే డిమెన్షియా (మతిపరుపు)కు కూడా పుట్టగొడుగులు ఔషధాల్లా పనిచేస్తాయని బీల్ మన్ తెలిపారు. మనిషి ఆరోగ్యానికి ఎంతో కీలకమైన ఎర్గోథియోనీన్, గ్లుటాథియోన్ అనే రెండు యాంటీఆక్సిడెంట్లు పుట్టగొడుగుల్లో సమృద్ధిగా ఉంటాయని, ఇవి తీవ్ర అనారోగ్యం కలిగించే కణజాలాన్ని సమర్థవంతంగా కట్టడి చేస్తాయని బీల్ మన్ వివరించారు. ఈ అంశం పరిశోధనల్లో నిరూపితమైందని తెలిపారు. పుట్టగొడుగుల్లో కెలోరీలు తక్కువగా ఉన్నప్పటికీ... బి కాంప్లెక్స్ సహా కీలక విటమిన్లు, గుండె ఆరోగ్యానికి తోడ్పడే సెలీనియం, పొటాషియం వంటి ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయని వెల్లడించారు. పుట్టగొడుగుల్లోని పదార్థాలు క్యాన్సర్ నివారణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, శరీరంలో కణజాల వాపును తగ్గించి, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని బీల్ మన్ పేర్కొన్నారు.దాంతో పాటే, శరీరంలో కణితుల పెరుగుదలను కూడా నిరోధిస్తాయని అన్నారు. పుట్టగొడుగుల్లో అత్యధిక శాతం ఉండే ఫైబర్, తక్కువగా ఉండే కెలోరీల వల్ల కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయని తెలిపారు. అందుకే రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులు ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు.



# రేపటి నుంచి రెండో టెస్టు... కోహ్లీ, బుమ్రాలను ఊరిస్తున్న ఘనతలు

**టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ**

**డిసెంబరు 6 నుంచి 10 వరకు పింక్ బాల్ టెస్టు**

**అడిలైడ్ వేదికగా డే/నైట్ టెస్టు సమరం**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో భాగంగా రేపటి నుంచి రెండో టెస్టు జరగనుంది. కాగా, బ్యాటింగ్ లెజెండ్ విరాట్ కోహ్లీ, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాలను ఆసక్తికర మైలురాళ్లు ఊరిస్తున్నాయి.కోహ్లీ ఇప్పటిదాకా ఆస్ట్రేలియాపై టెస్టుల్లో 9 సెంచరీలు సాధించాడు. మరొక్కటి సాధిస్తే 10 శతకాలతో డబుల్ డిజిట్ అందుకుంటాడు. పెర్త్ లో జరిగిన తొలి టెస్టులో సెంచరీ సాధించిన కోహ్లీ... ఆస్ట్రేలియా గడ్డపై 6 సెంచరీలు సాధించిన సచిన్ రికార్డును అధిగమించాడు.ఇక, బుమ్రా ఇప్పటివరకు ఆసీస్ పై 16 ఇన్నింగ్స్ ల్లో 18.80 సగటుతో 40 వికెట్లు తీశాడు. అతడు మరో 10 వికెట్లు తీస్తే ఆస్ట్రేలియాపై 50 వికెట్ల మార్కు అందుకుంటాడు.




# పోలీసులపై రాళ్లదాడి.. పోలీస్ అధికారికి గాయాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇరానీ గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఒక పోలీస్ అధికారి గాయపడ్డారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇరానీ గ్యాంగ్ సభ్యులు చైన్ స్నాచింగ్‌లతో సహా పలు నేరాలకు పాల్పడుతున్నారు. ముంబైలోని అంధేరీ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసుల బృందం క్రిమినల్ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు బుధవారం రాత్రి అంబివ్లీ ప్రాంతానికి వెళ్లింది.కాగా, ఈ సందర్భంగా ఇరానీ గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ సంఘటనలో ముంబై పోలీస్ అధికారి గాయపడ్డారు. అయితే రాళ్లదాడికి పాల్పడిన వారిలో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు ఈ రాళ్ల దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



# హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి రూ.5,942 కోట్ల నిధులు విడుదల

**హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రోడ్ల అభివృద్ధికి నిధులు**

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్**

**వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఉత్తర్వులు**

తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చింది. ఈ మేరకు రూ.5,942 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మొత్తాన్ని హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రోడ్ల విస్తరణకు ఖర్చు చేయనున్నారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఇటీవల హెచ్-సిటీలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా, ప్రభుత్వం జీహెచ్ఎంసీలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టనున్న పనులకు నిధులను మంజూరు చేసింది. సికింద్రాబాద్ జోన్‌లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ కోసం అత్యధికంగా రూ.940 కోట్లు విడుదల చేసింది.ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ.887 కోట్లు, మియాపూర్ క్రాస్ రోడ్డు నుంచి ఆల్విన్ క్రాస్ రోడ్డు వరకు 6 లేన్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు 3 లేన్ అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లను విడుదల చేసింది.టీకేఆర్ కాలేజీ జంక్షన్ నుంచి మందమల్లమ్మ చౌరస్తా వరకు సిక్స్ లేన్ ఫ్లైఓవర్ కోసం రూ.416 కోట్లు, రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



# లక్కీ డ్రాలో రూ.1.5 కోట్లు గెలుచుకున్న హర్యానా ప్లంబర్

**కొన్నేళ్లుగా లాటరీ టిక్కెట్ కొనుగోలు చేస్తున్న ప్లంబర్ మంగళ్**

**రాత్రి 9 గంటలకు ఫోన్ చేసి లాటరీ గెలిచినట్లు తెలిపిన ఏజెంట్**

**ఈ మొత్తంతో ఇల్లు కడతానని, కూతురు కోసం పొదుపు చేస్తానన్న మంగళ్**

తెలుగు వెలుగు ప్రతినిధి

హర్యానాలోని సిర్సా జిల్లా ఖైర్?పూర్ గ్రామానికి చెందిన ప్లంబర్‌కు లాటరీ లక్కీ డ్రాలో రూ.1.5 కోట్ల బహుమతి తగిలింది. ఇది అతనితో పాటు అతని కుటుంబానికి ఎనలేని ఆనందాన్ని ఇచ్చింది. లక్కీ డ్రాలో అంత పెద్ద మొత్తం రావడంతో ఒక్కసారిగా అతని దశ తిరిగింది!ఖైర్‌పూర్‌కు చెందిన 40 ఏళ్ల ప్లంబర్ మంగళ్‌కు రెండు రోజుల క్రితం రాత్రి 9 గంటలకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. అతనికి ఫోన్ చేసింది లాటరీ ఏజెంట్. అతను ఐదేళ్లుగా లాటరీని కొనుగోలు చేస్తున్నాడు. కానీ ఈసారి అదృష్టం వరించింది. లాటరీలో రూ.1.5 కోట్లు గెలుచుకున్నట్లు సదరు ఏజెంట్ చెప్పాడు. అయితే అతను చెప్పిన దానిని తొలుత మంగళ్ నమ్మలేకపోయాడు. ఆ తర్వాత నిజమేనని తెలిసి ఎంతో ఆనందించాడు. ఆ రాత్రి అతని కుటుంబ సభ్యులు నిద్ర కూడా పోలేనంత సంతోషంలో మునిగితేలారు.ఆ తర్వాత ఈ సంతోషాన్ని ఇరుగుపొరుగుకు చెప్పి... మిఠాయిలు పంచారు. లాటరీలో వచ్చిన డబ్బుతో కొంత మొత్తంతో ఇల్లు కడతానని, మిగతా మొత్తాన్ని తన కూతురు భవిష్యత్తు కోసం పొదుపు చేస్తానని తెలిపాడు.




# మరో కారును ఢీకొట్టిన బీఎండబ్ల్యూ..

**తుక్కైన కోట్ల విలువైన లగ్జరీ కారు**

తెలుగు వెలుగు ప్రతినిధి

న్యూఢిల్లీ: లగ్జరీ కారైన బీఎమ్‌డబ్ల్యూ, టాటా పంచ్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత డివైడర్‌లోకి అది దూసుకెళ్లింది. ఈ సంఘటనలో కోటికిపైగా విలువైన ఆ కారు ముందు భాగం తుక్కుతుక్కైంది. అయితే డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఢిల్లీ గేట్ వద్ద వేగంగా వెళ్తున్న లగ్జరీ బీఎమ్‌డబ్ల్యూ కారు మరో కారైన టాటా పంచ్‌ను ఢీకొట్టింది. దానిని వంద మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లి డివైడర్‌ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో లగ్జరీ బీఎమ్‌డబ్ల్యూ కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అయితే డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు.కాగా, ముగ్గురు ప్రయాణిస్తున్న తమ కారును హైస్పీడ్ స్పోర్ట్స్ కారు ఢీకొట్టినట్లు మరో కారు డ్రైవర్ రాహుల్ తెలిపాడు. ఆ తర్వాత అది బ్యాలెన్స్ కోల్పోయి డివైడర్‌లోకి దూసుకెళ్లిందని చెప్పాడు. ఈ సంఘటనలో తమ కారు దెబ్బతిన్నదని, అయితే తమకు ఏమీ కాలేదని వివరించాడు.మరోవైపు ఈ ప్రమాదం గురించి తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముందు భాగం తుక్కైన బీఎమ్‌డబ్ల్యూ కారును క్రేన్ సాయంతో అక్కడి నుంచి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# సంచలనం రేపుతోన్న హరీష్ ఫోన్ ట్యాపింగ్ కేసు

తెలుగు వెలుగు ప్రతినిధి

హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదైంది. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు ÷ల్ చేశారు. హరీష్‌తోపాటు ట్యాపింగ్ కేసులో నిందితుడైన రాధాకిషన్ రావుపై 120 బీ, 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు పెట్టారు. పక్కా ఆధారాలతో అన్నీ జనం ముందు ఉంచింది. ఇప్పుడు కేసు ఆ దిశగానే ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. గత నెల 18న సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్రపై వివరాలు పోలీసులకు అందించారు. గతంలో ఓసారి డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ఈయన ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించి తర్వాత వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను హరీష్ రావు ట్యాప్ చేసినట్టు పేర్కొన్నారు చక్రధర్ గౌడ్. ఆయన ఇచ్చిన ఆధారాలను స్వీకరించిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే హరీష్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేసు అయింది. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని చక్రధర్ గౌడ్ కీలక విషయాలను పోలీసులకు వివరించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటలో వార్ రూం ఏర్పాటు చేశారు ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు. తర్వాత తన ఫోన్ ట్యాప్ చేశారని అంటున్నారు చక్రధర్ గౌడ్. హరీష్ రావు దగ్గరుండి ఇదంతా చేయించారని ఆరోపించారు. ఆయనకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని కక్షగట్టి ఇలా చేశారని, ఆయన్ను జైల్లో వేయాలని కోరారు. 2023 నుండి ఇప్పటిదాకా ఫోన్ ట్యాపింగ్ పైన కొట్లాడుతున్నానని, గతంలో డీజీపీకి వినతిపత్రం ఇచ్చానని చెప్పారు. న్యాయం జరగకపోవడంతో కోర్టుకు వెళ్లానన్నారు. తన ఇంట్లో 20 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, రాధాకిషన్ రావు చంపుతా అని బెదిరించాడని తెలిపారు. తన మీద అత్యాచారం కేసు, ఉద్యోగాల మోసం కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. హరీష్ రావు ఎన్నో కుటుంబాలను, వ్యాపారస్తులను లొంగదీసుకున్నారని, తన మీద 6 కేసులు పెట్టించారని ఆరోపించారు చక్రధర్ గౌడ్. అనేక ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేశారని అన్నారు. హరీష్ రావుతో తనకు ప్రాణహాని ఉందని డీజీపీకి



విన్నవించుకున్నానని, ఆయనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి అని చెప్పారు. ÷ఖఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకుల ఫోన్లను విచ్చలవిడిగా ట్యాప్ చేశారని,కేటీఆర్, హరీష్ రావు సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది కాంగ్రెస్ నేతల వాదన. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని, నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థను ఎలా తప్పుదారిన వాడుకున్నారో ఇదే నిదర్శనమని విమర్శించారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించడమే కాకుండా ప్రత్యేక పరికరాలు తెప్పించి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా హరీష్ రావుపై కేసు నమోదు కావడంతో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. కానీ, ఆయన మాత్రం ఇది అక్రమ కేసుగా కొట్టిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయనే ఓ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎవరేమన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

# కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రి వరకు

తెలుగు వెలుగు ప్రతినిధి

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణ స్వీకార చేస్తున్నారు. ఆయనకు ఈ పదవి ఊరకే దక్కలేదు. నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, రాష్ట్రంలో బీజేపీని అతిపెద్ద పార్టీగా నిలబెట్టడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఫడణవీస్ దాదాపు 30 ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన కుటుంబానికి ఆర్ఎస్ఎస్ తో అనుబంధంతో పాటు, రాజకీయ నేపథ్యముంది. తండ్రి గంగాధర్ ఫడణవీస్ బీజేపీ కీలక నేతల్లో ఒకరు. ఆయన చాలా ఏళ్లపాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. విద్యార్థి దశలో ఏబీవీపీ నేతగా ఎదిగారు. గడ్కరీ అడుగుజాడల్లో నడుస్తూ, ఆ తర్వాత కొద్దికాలానికే రాజకీయాల్లో క్రియాశీలకంగా మారారు. 1992లో, 22 ఏళ్లకే కార్పొరేటర్‌గా నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అడుగుపెట్టారు. అలా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఇతర రాజకీయ నాయకులతో పోలిస్తే ఆయన సులువుగానే రాజకీయాల్లోకి వచ్చారని చెప్పవచ్చు. 1992లో తొలిసారి కార్పొరేటర్ అయ్యారు, నిజానికి ఆ ఎన్నికలు 1989లో జరగాల్సి ఉంది. అప్పటికి ఆయనకు వయసు సరిపోదు, కానీ అదృష్టవశాత్తూ ఆ ఎన్నికలు వాయిదాలు పడడంతో చిన్నవయసులోనే కార్పొరేటర్ అయ్యారు. ఆ తర్వాత, చిన్నవయసులోనే నాగ్‌పూర్ మేయర్ అయ్యారు. అనంతరం, శివసేన - బీజేపీ తొలి సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడంతో జరిగిన 1999 ఎన్నికల్లో గెలిచి మొదటిసారి శాసన సభలో అడుగుపెట్టారు. ఫడణవీస్ రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాల్లో నితిన్ గడ్కరీ హవా నడిచేది. ఫడణవీస్ ఆయన అడుగుజాడల్లోనే రాజకీయంగా తొలి అడుగులు వేశారు. ఆ తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో గడ్కరీని వీడి, ఆయన ప్రత్యర్థి గోపీనాథ్ ముండే వర్గానికి దగ్గరయ్యారు. అలా, 2013లో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని దక్కించుకోగలిగారు. దేవేంద్ర ఫడణవీస్‌ను ఆర్ఎస్ఎస్‌లో కీలక సభ్యుడిగానూ, అధిష్ఠానానికి విధేయుడిగానూ చెబుతారు. అది ఆయనకు మేలు చేసింది. మరో విషయమేంటంటే, 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత మోదీ - షా సారథ్యంలోని బీజేపీ నితిన్ గడ్కరీకి అంత అనుకూలంగా లేదని చెబుతుంటారు. అదే సమయంలో, రాష్టాల్లో మెజారిటీ వర్గానికి చెందిన నాయకుడిని కాకుండా, మైనారిటీ వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిని చేసే వ్యూహాన్ని బీజేపీ



అమలు చేసింది. అలా మరాఠాయేతరుడైన దేవేంద్ర ఫడణవీస్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి దక్కింది. ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో ఫడణవీస్ మహారాష్ట్రలో అధికార కేంద్రంగా ఎదిగారు. మోదీ అడుగుజాడల్లో నడుస్తూ, ఒకవైపు అభివృద్ధి ఇమేజ్, మరోవైపు పార్టీలో తన ప్రత్యర్థులను తగ్గించుకోవడం వంటి వ్యూహాలను అమలు చేశారు. నిజానికి, సొంత పార్టీలోని ప్రత్యర్థులనే ఫడణవీస్‌కు పెద్దసవాల్ అంటారు విశ్లేషకులు. నితిన్ గడ్కరీ, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే, వినోద్ తావ్డే, చంద్రకాంత్ పాటిల్‌లను ఆయనకు ప్రత్యర్థులుగా భావిస్తారు. వీరిలో నితిన్ గడ్కరీ కేంద్ర మంత్రిగా జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాల్సి రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం తగ్గిపోయింది. ఇతర ప్రత్యర్థుల దారులు కూడా మూసుకుపోవడంతో ఫడణవీస్‌కు దాదాపు అడ్డంకులు తొలగాయి. మంత్రులుగా ఉన్న ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే, వినోద్ తావ్డేలు వరుస వివాదాలతో ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. దాంతో ఇప్పుడు మహారాష్ట్ర బీజేపీలో తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు.

# గచ్చిబౌలి పీఎస్ వద్ద బీఆర్ఎస్ ఆందోళనల..

**ఎమ్మెల్యేలు సహా నేతల అరెస్ట్**

తెలుగు వెలుగు ప్రతినిధి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో ఠాణా ఎదుట భైఠాయించిన ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, క్రాంతి కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద హరీశ్‌రావును పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకున్నారు. ఇప్పటి వరకు ఆయనను పోలీసులు విడుదల చేయలేదు. హరీశ్‌రావు అరెస్టు విషయం తెలుసుకున్న నేతలతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకున్నారు. వెంటనే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావును ఎందుకు అరెస్ట్ చేశారంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల ఆందోళనతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎమ్మెల్సీ కవిత సైతం పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని నేతలను పరామర్శించారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలుగు వెలుగు ప్రతినిధి

హెచ్ఎండబ్ల్యూ, ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ కార్మికులు అనేక ఏండ్లుగా తక్కువ వేతనాలతో తీవ్ర అర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రస్తుతం రూ.13,500 మాత్రమే వేతనం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తమ కోరిక మేరకు జీవో 60/2021 సాధించుకున్నామని, తద్వారా కొంత మేరకు వేతనాలు పెరిగాయన్నారు. అధికారుల తప్పిదం వల్ల అమలు ప్రక్రియ కేటగిరి-2లో చేర్చాల్సిన కార్మికులను, కేటాగిరి-1లో చేర్చారన్నారు.ఇందువల్ల కార్మికులకు ప్రతినెల దాదాపు రూ.4వేలు తక్కువ వేతనం వస్తుందని వివరించారు. కార్మికులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్సీని కోరారు. బీఆర్‌టీయూ నాయకుడు రూప్‌సింగ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కుమార్, జగన్, రమేశ్, వీరాస్వామి, సురేశ్, రాములు పాల్గొన్నారు.

